## క్లుప్తంగా

### గ్రామాభివృద్ధికి సహకరించాలి

ప్రత్యేక అధికారి అనురాధ



పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులకు తీర్మాన పత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

**మొయినాబాద్‌రూరల్:** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని మండల వ్యవసాయ అధికారి, హిమాయత్‌నగర్ ప్రత్యేక అధికారి అనురాధ పేర్కొన్నారు. బుధవారం హిమాయత్‌నగర్ జీపీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి గ్రామస్తులతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనురాధ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందరికీ చేరేందుకు కృషి చేస్తామని తెలిపారు. హిమాయత్‌నగర్ గ్రామంలోని సర్వే నెంబర్ 3 పక్కన గ్రామకంఠ స్థలం ఉందని, ఇందులో గతంలో మాజీ సర్పంచ్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మించాలని తీర్మానించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఫంక్షన్ హాల్ నిర్మించాలని లేకపోతే ఓల్డేజ్ వృద్ధులకు ఆశ్రమాన్ని ఏర్పాటు చేయాలని గతంలో మాజీ సర్పంచ్‌లు తీర్మానం చేశారని, అవిఏమి చేయకపోతే గ్రామంలోని ఇళ్లు లేని నిరుపేదలకు 60 గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలుపుతూ గ్రామసభలో తీర్మానించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు అనుకూలంగా స్పందిస్తూ గ్రామ సభలో ప్రజలు నిర్ణయించిన విధంగానే తీర్మానం చేసి పైఅధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, నాయకులు ముదిగొండ రవి యాదవ్, మల్లేశ్‌యాదవ్, కట్టమీది ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వర్మీకంపోస్టు ఎరువులతో ఉపయోగం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వర్మీకంపోస్టు ఎరువుల తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్:** భూసారం పెంపు, నాణ్యమైన పంటలు, కాలుష్య నివారణకు వర్మీకంపోస్టు ఎరువు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణ శివారులోని సీఎస్‌కే వెంచర్ సమీపంలో ఉన్న డంప్‌యార్డులో వ్యర్థాల నుంచి ఎరువులు, దాణా తయారీ యూనిట్ పైలెట్ ప్రాజెక్టును బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. రసాయన ఎరువులతో సాగుచేసే భూములు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయన్నారు. రసాయనాలకు బదులుగా వర్మీకంపోస్టు ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. పట్టణంలో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో అనునిత్యం ప్రతి ఇంటి నుంచి చెత్త, కుళ్లిన కూరగాయలు, సేకరిస్తున్నారన్నారు. సేకరించిన కూరగాయల వ్యర్థాల నుంచి వర్మీకంపోస్టు, కోళ్లు, చేపలకు సంబంధించిన దాణా తయారుచేసే విధంగా యూనిట్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యర్థాల నుంచి సంపదను సృష్టిస్తూ మున్సిపాలిటీ ఆదాయ మార్గాలు పెంచే విధంగా ఎరువుల తయారీ యూనిట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు షాద్‌నగర్‌ను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కమిషనర్ వెంకన్న, బాబర్‌ఖాన్, రఘునాయక్, కొంకళ్ల చెన్నయ్య, తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, జమృద్‌ఖాన్, సుధీర్, పిల్లి శేఖర్, శ్రీశైలంగౌడ్, శ్రీనివాస్, సత్తయ్య, ముబాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం గాంధీ మార్గం

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని బుధవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చౌరస్తాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. షాద్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఫరూఖ్‌నగర్ గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, చేవెళ్లలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య జాతిపిత చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆలోచనలు, భావాలు,సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకమని, స్వాతంత్య్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన జాతిపిత ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కొనియాడారు.



షాద్‌నగర్‌రూరల్: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు



మొయినాబాద్‌రూరల్: బాకారంలో..



నందిగామ: మండల కేంద్రంలో..



షాద్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నాయకులు



చేవెళ్ల: క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు



కేశంపేట: కొండారెడ్డిపల్లి గ్రామంలో..



శంకర్‌పల్లి: మున్సిపల్ కార్యాలయంలో..



షాద్‌నగర్‌రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..



మొయినాబాద్: సురంగల్‌లో..



మొయినాబాద్: సురంగల్‌లో..



మొయినాబాద్: మండల కేంద్రంలో..



షాబాద్: తాళ్లపల్లిలో నివాళులర్పిస్తున్న గ్రామ నాయకులు



షాబాద్: చందనవెళ్లిలో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు



షాబాద్‌లో..



కొత్తూరు: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ లావణ్య



కొత్తూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..

# స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టలక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

**షాద్‌నగర్‌రూరల్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్రం కోసం ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. నాటి నుంచి నేటివరకు దేశ వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ విద్యను కాషాయికరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేసేందుకు నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని, తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా ఈ ప్రాంత విద్యార్థుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చేసిన నిర్లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కౌన్సిల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కౌన్సిల్ అధ్యక్షుడిగా నరేశ్, కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షుడిగా రమేశ్, పూజ, సహాయ కార్యదర్శులుగా తరుణ్, నందిని, కోశాధికారిగా సాయితో పాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి, జిల్లా అధ్యక్షుడు వంశీవర్ధన్‌రెడ్డి కార్యదర్శి పవన్ చౌహాన్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆకాశ్, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయాలు నిలిపి వేయాలి

పంచాయతీ కార్యదర్శికి వినతి

**షాద్‌నగర్‌రూరల్:** గ్రామంలో మద్యం విక్రయాలు నిలిపివేయాలని వెలిజర్ల గ్రామస్తులు బుధవారం కార్యదర్శి యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, పరిమితికి మించి బెల్టుషాపులను నడుపుతున్నారన్నారు. అధికారుల అండ దండలతోనే మద్యాన్ని అమ్ముతున్నారని, బెల్టుషాపు నిర్వాహకుల అరాచకాలు తీవ్రంగా మారాయన్నారు. అధికారులు స్పందించి బెల్టుషాపులను కట్టడి చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అంబేడ్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులున్నారు.



# మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు

**చేవెళ్ల:** మా గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దంటూ గ్రామస్తులందరూ కలిసి గ్రామసభలో తీర్మానం చేశారు. మండలంలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేకాధికారి వెంకటయ్య, అధ్యక్షతన గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కలిసి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో తమ గ్రామాన్ని కలిపితే తమ గ్రామంలోని పేద ప్రజలు ఉపాధిహామీ పనులు కోల్పోతారన్నారు. రైతుల భూ విక్రయాల్లో 30శాతం ఆదాయ పన్ను కట్టాల్సి ఉంటుందన్నారు. తమ గ్రామం మున్సిపాలిటీకి దూరంగా ఉంటుందని, దీంతో అభివృద్ధిలో కూడా తమ గ్రామం పూర్తిగా వెనకబడిపోతుందన్నారు. మున్సిపాలిటీని చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరంలేదని, కాని తమ గ్రామాన్ని మాత్రం మున్సిపాలిటీలో కలపొద్దన్నారు. తమ గ్రామం గ్రామ పంచాయతీగానే కొనసాగించాలన్నారు. దీనికి తమ గ్రామస్తులంతా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నట్లు చెప్పారు. దీనిని అధికారులు, ప్రజాప్రతినిధులు గమనించాలని కోరారు. ఈ గ్రామసభలో గ్రామ నాయకులు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సామ మానిక్యరెడ్డి, నాయకులు సామ రంగారెడ్డి, చంద్రయ్య, మంగలి నర్సింలు, సి. మల్లారెడ్డి, ఎదిరే యాదయ్య, హరిజన శివాజీ, బస్తేపురం, వెంకటయ్య, సుగుణమ్మ, కె.సత్యం, కమాల్‌రెడ్డి, మహిపాల్, కార్యదర్శి చంద్రకాత్, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

# శరన్నవరాత్రోత్సవాలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలు
- తొమ్మిదిరోజుల పాటు కొనసాగనున్న పూజా కార్యక్రమాలు
- వేంకటేశ్వరస్వామి, భవానీమాత ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు

**షాద్‌నగర్:** దసరా శరన్నవరాత్రోత్సవాలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయాల కమిటీ సభ్యులు, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. షాద్‌నగర్‌లో ఎంతో మహిమగల పురాతమైన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, ఎలికట్ట పరిధిలోని అంబాభవానీ మాత ఆలయంలో నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.



షాద్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం



ఎలికట్ట అంబా భవానీ మాత

### ఒక్కో రోజు ఒక్కో రూపం

ఎంతో పురాతనమైన వేంకటేశ్వరస్వామి, అంబాభవానీ మాత దేవాలయాల్లో ప్రతి ఏడాది దసరా నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో అలంకరించనున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంతో పాటు ఎలకట్ట పరిధిలోని అంబాభవానీ మాత దేవాలయంలో 3వ తేదీన అమ్మవారిని బాల త్రిపుర సుందరీదేవిగా, 4వ తేదీన శ్రీ గాయత్రీదేవిగా, 5న అన్నపూర్ణదేవిగా, 6న లలితా త్రిపురసుందరిదేవిగా, 7న మహాచండీదేవిగా, 8న మహాలక్ష్మీ దేవిగా, 9న శ్రీసరస్వతీ దేవిగా, 10న దుర్గాదేవిగా, 11న మహిషాసురవర్ధినిగా, 12న రాజరాజేశ్వరీదేవిగా అలంకరించనున్నారు.

### చకచకా ఏర్పాట్లు

పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఎలికట్ట పరిధిలోని అంబాభవానీ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ముత్యాల రాజు, డైరెక్టర్లు ఆంజనేయులుగౌడ్, వెంకట్రామిరెడ్డి, నరేశ్ యాదవ్, శివ, కుమార్, అమృత, భవానీ, శంకర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి రోజు ఈ ఆలయాల్లో సుప్రభాతం, అభిషేకం, పల్లకీసేవ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఎలికట్ట అంబాభవానీ మాత దేవాలయం

### ఏర్పాట్లు పూర్తి చేశాం



ఈ ఏడాది అంబ భవానీ మాత దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతిరోజు ఆలయంలో భక్తులు ప్రత్యేకంగా భజనలు నిర్వహిస్తారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాం.

–ముత్యాల రాజు, అంబాభవానీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు, ఎలికట్ట

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఇళ్ల ముంగిట, అనంతరం దేవాలయాల వద్ద ఒక దగ్గరకు చేరిన మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. దీంతో గ్రామాల్లో సందడితో పాటు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



చేవెళ్లలోని న్యూ జర్నలిస్ట్ కాలనీలో బతుకమ్మ సంబురాల్లో మహిళలు



మొయినాబాద్: రెడ్డిపల్లిలో బతుకమ్మతో యువతి



మొయినాబాద్: సురంగల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మొయినాబాద్‌రూరల్: బతుకమ్మలతో మహిళలు